**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/142/2018. తేది:10-9-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

వినియోగదారుల ఆధునిక అవసరాలకు అనుగుణంగా గ్రంధాలయ సేవలలో మార్పు రావాల్సి ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు అన్నారు. కేంద్రగ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంధాలయాల్లో ఐసిటి సేవలు అన్న అంశంపై నిర్వహిస్తోన్న మూడు వారాల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ డిజిటల్ విప్లవంతో గ్రంధాలయ సేవల స్వరూపం పూర్తిగా మారిందని, ఒకప్పుడు గ్రంధాలయ సేవలకోసం వినియోగదారులు లైబ్రరీకి వచ్చే రోజులనుంచి ప్రస్తుతం గ్రంధాలయ సేవలే వినియోగదారుల ముంగిటకు చేరుకుంటున్నాయని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు గ్రంధపాలకులు తమవంతు కృషి జరుపాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానపు ప్రయోజనాలను గ్రంధాలయ సేవల్లో విరివిగా వినియోగించుకోవాలని అన్నారు. అందరిని ఆకట్టుకొనేల గ్రంధాలయాల్లో వసతులు కూడా మారాలని సూచించారు.

దేశంలోని 13 రాష్ట్రాలనుంచి 24 మంది గ్రంధాలయాల సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. 21 రోజుల శిక్షణా కార్యక్రమం వివరాలను విశ్వవిద్యాలయం గ్రంధపాలకుడు డా॥వీరాంజనేయులు వివరించారు.

నారమ్ మాజీ సంచాలకులు డా॥డి.రామారావు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మాజీ గ్రంధపాలకుడు డా॥కోటేశ్వరరావు, కంప్ట్రోలర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ మూడు వారాల వింటర్‌స్కూల్‌కు సహసంచాలకులుగా వ్యవహరిస్తోన్న ఎన్.పి.రవికుమార్, డా॥డి.శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

పౌరసంబంధాల అధికారి